## నాలా పనులను వేగవంతం చేయాలి



నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి ఇతర అధికారులు

**మల్కాజిగిరి, జూన్ 15 ప్రభాతవార్త :** మల్కాజిగిరి డివిజన్‌లోని బాలసరస్వతి నగర్ సర్దార్‌పటేల్‌నగర్‌లో నాలా పనులను వేగవంతం చేయాలని జీహెచ్ ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కార్పొరేటర్, కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో లోతట్టు ప్రదేశంలో వరద ముంపుకు గురికాకుండా నాలా పనులను పూర్తి చేయాలని, సర్దార్ పటేల్‌నగర్‌లో దాదాపు 72 మంది భూనిర్వాసితులు న్యాయం చేయాలన్నారు. నాలాకు నూతన ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఇ లక్ష్మణ్, డిఈ మహేష్, ఏఈ దీపక్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జేపీసీ వెంకన్న, మేకల రాముయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఉపేందర్, సతీష్, రఫీకుద్దీన్, తులసీ సురేష్, సూర్యప్రకాశ్, బాలకృష్ణ, రాములు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఖండాంతరాలు దాటిన కూచిపూడి నృత్యం




చిన్నారి కళాకారులతో కూచిపూడి నృత్య నిష్ణాతులు బొంపల్లి సుధీర్‌రావు

**వనస్థలిపురం, జూన్ 15 ప్రభాతవార్త :** తెలుగు నేలపై పుట్టిన కూచిపూడి నృత్యం ఖండాలు దాటి తన ఖ్యాతిని చాటుతుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో శ్రీ సద్గురు శివానంద నృత్య మాల డాన్స్ అకాడమీ, తెలంగాణ భాష సాంస్కృతిక సంస్థ సారథ్యంలో జరిగిన నృత్యమాల 2024 కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా, ప్రధాన అతిథులుగా మామిడి హరికృష్ణ, తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ అలేఖ్య పుంజాల, ఫార్మర్ రిజిస్ట్రార్ తెలంగాణ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సెంట్రల్ సంగీత్ నాటక అకాడమీ అవార్డు గ్రహీత అభినయ తపస్విని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా నిస్వార్థంగా అహర్నిశలు కష్టపడి ఎంతో మంది కళాకారులను కూచిపూడి నృత్యంలో నిష్ణాతులను చేస్తున్న బొంపల్లి సుధీర్‌రావు కృషి ఎనలేనిదని ప్రశంసించారు. అనంతరం మనస్ఫూర్తిగా సుధీర్‌రావును అభినందిస్తూ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.

## గ్రేటర్‌లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనానికి బిజెపి వ్యతిరేకం: శంకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 15 ప్రభాతవార్త:** హైదరాబాద్ చుట్టూ ఉన్న రంగారెడ్డి జిల్లా పరిధి కిందకు వచ్చే మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో విలీనం చేయవద్దని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బడంగ్‌పేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్లను, మున్సిపాలిటీలను, పంచాయతీలను గ్రేటర్‌లో విలీనం చేసే ప్రక్రియకు బిజెపి వ్యతిరేకమని స్పష్టం చేశారు. విలీనం వల్ల రంగారెడ్డి జిల్లా ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనీ అందుకు నిదర్శనం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలేనని ఆయన అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న రంగారెడ్డి జిల్లా కిందకు వచ్చే కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల విలీనానికి వ్యతిరేకంగా బిజెపి పోరాడుతుందని శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలి : ఏఐఎస్ఎఫ్

**మల్కాజిగిరి, జూన్ 15 ప్రభాతవార్త :** పుస్తకాలు, డ్రెస్సులు, స్కూల్ బ్యాగ్స్ అమ్ముతున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్‌ని సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేసారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు పాఠశాలలో నోటు బుక్స్, స్కూల్ బ్యాగ్స్ ఇతర స్టేషనరీ సంబంధించిన లావాదేవీలు జరపకూడదని ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చారు. కానీ ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఇవేవీ పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ విక్రయిస్తూ విద్యా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. ధర్నాకు దిగిన నాయకులతో పాఠశాల యాజమాన్యం తీవ్రవాగ్వాదం చేసింది. విద్యార్థి నాయకులు, విద్యాశాఖ అధికారులపై అసభ్య పదజాలంతో దూషించారన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారులు ఫోన్‌లో మాట్లాడుతూ కచ్చితంగా నోటీసులు జారీ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. విద్య హక్కు చట్టాన్ని పాటించని ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీవర్ధన్‌రెడ్డి, అరుణ్‌గౌడ్, పల్లపు శివకుమార్, గండికోట శివ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కృషి : ఎండి శైలజ



నర్సింగ్‌రావును సన్మానిస్తున్న ఎండి శైలజ

**మలక్‌పేట, జూన్ 15 ప్రభాతవార్త :** దివ్యాంగుల ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని వికలాంగుల సంక్షేమశాఖ ఎండి శైలజ పేర్కొన్నారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని జాతీయ దివ్యాంగుల పార్కులో ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఫర్ ది డిసెబుల్డ్ (ఫెడ్), వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్‌ఆధ్వర్యంలో భరత్ కళా పేరుతో దివ్యాంగులు, సకలాంగులతో కూడిన వ్యాపార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. దివ్యాంగుల వ్యాపార, పారిశ్రామిక సేవా రంగాల్లో రాణించడానికి ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు గజం నర్సింగ్‌రావు, గంగారాం, చెరుకు నాగభూషణం తదితరులను అభినందించారు. దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉండి తమ వంతు సహాయకం అందిస్తామన్నారు. నిర్వాహకులు గజం నర్సింగ్‌రావు మాట్లాడుతూ దివ్యాంగులు వ్యాపార రంగంలో రాణించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.

## ఎక్కోనికుంట మరమ్మతు పనులు త్వరలో ప్రారంభించడానికి కృషి : మేయర్ పారిజాత



ఎక్కోని కుంటను పరిశీలించిన మేయర్ పారిజాత, కమీషనర్ రఘు

**సరూర్‌నగర్, జూన్ 15 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని ఎక్కోనికుంట మరమ్మతు పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా కృషి చేస్తామని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం ఆమె గుర్రంగూడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆదిత్యనగర్‌లో పర్యటించిన ఆమె హెచ్ఎండిఏ నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించి త్వరలో వాటిని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆమె ఎక్కోని కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్ట మరమ్మతు పనులు జరిగే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జి.రఘు, డిఇ యాదయ్య, స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, స్థానిక నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, గడ్డం లింగారెడ్డి, గొరిగె అయిలమ్మ, పందుల వెంకటేశ్‌గౌడ్, విఘ్నేశ్‌గౌడ్, రమేష్‌గౌడ్‌లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను రోడ్లపై వేయకూడదు : అరుణ



ప్లాస్టిక్ బ్యాగులు అందజేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

**సైదాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ సందర్భంగా వ్యర్థాలను రోడ్లపై వేయకూడదని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి కోరారు. డివిజన్‌లోని హసఫియా, కూబా, ఖాదరియా, బిలాల్ మజీదు నిర్వాహకులకు ప్లాస్టిక్ బ్యాగులను అందజేసిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా వ్యర్థాలను ప్లాస్టిక్ బ్యాగుల్లో వేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష : కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి, జూన్ 15 ప్రభాతవార్త:** మల్కాజిగిరి డివిజన్‌లో అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో కార్పొరేటర్ శ్రవణ్ తన కార్యాలయం లో సమీక్ష నిర్వహించారు. బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని పనులు త్వరగా చేపట్టాలన్నారు. సఫిల్‌గూడ ట్యాంక్ బండ్ పైన ఓపెన్ ఎయిర్ జిమ్ రిపేర్, మురుగు నీరు చెరువులో కలవకుండా చూడాలన్నారు. రోడ్లు, కమ్యూనిటీహాల్స్, నాలా పనులపై అధికారులతో పని పురోగతిపై సమీక్షలో చర్చించారు. అదేవిధంగా మల్కాజిగిరి గాంధీ పార్క్‌లో పెట్రోల్ టీమ్స్ పెంచాలని సీఐ సత్యనారాయణను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ దీపక్, రమేష్, చరవాణిలో జోనల్ కమీషనర్ రవి కిరణ్, డి.ఈ మహేష్ పాల్గొన్నారు.

## రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌కు సైబర్‌సేఫ్టీ వర్క్‌షాపు..

**నేరెడ్‌మెట్, జూన్ 15 ప్రభాతవార్త:** రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం సైనిక్‌పురిలోని ఏఎఫ్ఏసిహెచ్ఎస్‌లో సీనియర్ సిటిజన్స్ కోసం సైబర్ బద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆర్‌కెఎస్‌సి కార్యదర్శి డాక్టర్ రఘువీర్ పేర్కొన్నారు. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యం వృద్ధులకు ఎంతో అవసరమన్నారు. ఆన్‌లైన్ స్కామ్‌లను గుర్తించడం వాటిని నివారించడం సోషల్ మీడియాలో గోప్యతకు సంబంధించిన రక్షణ పద్ధతులను అందించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ సేఫ్టీ నిపుణులు కరుణాకర్, ఏసిపి శ్రీ ఆంజనేయులు, ఇన్స్‌పెక్టర్ సైబర్ క్రైమ్ శివకర్ది, ఆర్.కె.ఎస్.సి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణి : కెఎల్ఆర్

**సరూర్‌నగర్, జూన్ 15 ప్రభాతవార్త:** జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కౌన్సిలర్ బుడమాల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్సై కుటుంబానికి ఆర్థిక సహాయం : రాచకొండ సిపి డాక్టర్ తరుణ్ జోషి..

**నేరెడ్‌మెట్, జూన్15, ప్రభాతవార్త:** రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని యాచారం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జంగయ్య కుమారులు ప్రవణ్, సందీప్‌లకు శనివారం నేరెడ్‌మెట్‌వాయుపురిలోని పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి భద్రత, ఎక్స్ గ్రేషియా నుండి రావాల్సిన చెక్కు రూ. 7,93,898/ అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎంతో భాధ్యతతో కూడిందని, వాటిలో ఉన్న ఇబ్బందులు, ఒడిదుడుకులన అధిగమించి పనిచేసే యోధుడే ఒక మంచి పోలీసని తెలిపారు. అంతేకాకుండా మరణించిన పోలీసు కుటుంబాలకు చెందిన వారికి త్వరగా పెన్షన్‌తో పాటు ఉద్యోగం వచ్చేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శనలు

**ఉప్పల్, జూన్ 15 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఎస్ఎల్‌వి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ గురువు చింత నాగార్జున శిష్య బృందం ఆధ్వర్యంలో కర్నాటక గాత్ర కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటక గాత్ర కచేరిలో చూడరమ్మ సతులారా, భో శంభో, వెంకటేశుడు, తరతరాల తిరుమల స్వాగతం కృష్ణ, గోదావరి అంశాలను కళాకారులు అలపించారు. చింత నాగజ్యోతి శిష్య బృందం ఆధ్వర్యంలో ఆనంద నర్తన గణపతిమ్, కొలువైతివారంగా, సాయి, రార వేణుగోపాల, దేవాదేవా, శృంగారలహరి, జనుత శబ్దం, మహాలక్ష్మి కౌతం తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.

## రామంతాపూర్ డివిజన్ సమస్యలు పరిష్కరించాలని జడ్‌సికి వినతి

**ఉప్పల్, జూన్ 15 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ శనివారం ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఎస్ఇ అశోక్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాంమతాపూర్‌లోని భరత్‌నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, శ్రీనివాసపురంలో సిసిరోడ్డు వేయాలని కోరారు. అదే విధంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణంతోపాటు, మెట్ల గల్లీ రోడ్డు, శాంతినగర్‌లో డ్రైన్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గతంలో మంజూరైన పలు అభివృద్ధి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దీనిపై జెడ్‌సి పంకజ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం : ఎమ్మెల్యే బలాల



వైద్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, జూన్ 15 ప్రభాతవార్త :** మలక్‌పేట ఏరియా ప్రభుత్వ అసుపత్రిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే, హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ అహ్మద్ బలాల పేర్కొన్నారు. శనివారం అసుపత్రిలో సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి గణాంకలపై చర్చలు, సౌకర్యాలతోపాటు అన్ని రకాల వసతులు కల్పిస్తామని, ఇన్‌పెషెంట్ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఫిజియోథెరపీ డిపార్ట్‌మెంట్‌లో "షార్ట్ వేవ్ దయాథెర్మీ', అర్థోపెడిక్ విభాగంలో సీ-అర్మ్ మిషన్లు ఎమ్మెల్యే మంజూరు చేసినట్లు అసువత్రి సూవరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యామ్ తెలిపారు. ఈ నమావేశంలో అర్ఎంఒ డాక్టర్ మల్లికార్జునప్ప, డెవలప్‌మెంట్ సొసైటీ మెంబర్స్ డాక్టర్ సలీముల్లాఖాన్, అలీమయ్, నజీమా, హెచ్ఒడీలు, ఇన్‌చార్జి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



జియావుద్దీన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 15 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న బాక్స్‌డ్రైవింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్‌ను శనివారం కలిసి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నిర్మించిన ఎస్ఎన్‌డిపీ పనులు సత్ఫలితాలు ఇచ్చాయని, ముంపు సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. సుమారు 70శాతం పనులు పూర్తయ్యాయని, కొన్ని డివిజన్లలో పూర్తిస్థాయిలో డ్రైన్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన చీఫ్‌ఇంజనీర్ అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే చేసిన ప్రతిపాదనలపై సమావేశం నిర్వహించి పనులు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు అశోక్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, కార్తీక్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, భవాని ప్రవీణ్‌కుమార్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు సత్యంచారి, శ్రీనివాస్‌నాయక్, రవిముదిరాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : కార్పొరేటర్ రజితరెడ్డి

**ఉప్పల్, జూన్ 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందిస్తున్నారని, విద్యార్థులకు సంఖ్య మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన మంచినీరు అందించడంతోపాటు, కురుస్తున్న వర్షాలకు పరిసరాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనయ్య, ఎలిజబెత్, పి.వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, విజయలక్ష్మి, ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్‌రెడ్డి, అల్వాల భాస్కర్, జనగామ విజయ, అశ్విని, కొమరయ్య, రాజశ్రీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కికి టీపీసీసీ రావాలని ప్రార్థనలు



దర్గాకు వెళుతున్న లింగాల కిషోర్‌గౌడ్ తదితరులు

**ఎల్.బి.నగర్, జూన్ 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడుకు టీపీసీసీ పదవి రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిని టీపీసీసీ అధ్యక్షునిగా నియమించాలని కోరుతూ నాంపల్లిలోని యూసుఫ్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ఏసుబావదర్గాకు చాదర్‌ను తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్‌ల అధ్యక్షులు లింగాల కిషోర్‌గౌడ్, మకుటం సదాశివువుడు, నరసింహయాదవ్, సత్యనారాయణ, వేణుగోపాల్‌యాదవ్, కదిర్ పాల్గొని ప్రార్థనలు చేశారు.

## రక్తదానంతో ప్రాణదానం : రాహుల్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 15 ప్రభాతవార్త :** రక్తదానం చేయడంవల్ల ఆపదలో ఉన్న వారికి ప్రాణం కాపాడిన వారమవుతామని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ చిన్నమారి రాహుల్‌రెడ్డి అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా చైతన్యపురి ప్రాణహిత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎల్ బినగర్ సంఘం బ్లడ్ బ్యాంకు నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగాహాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ చాలామందిలో రక్తందానం చేయడం వల్ల బలహీనపడతారని అపోహలున్నాయని, రక్తం దానం చేయడం వల్ల మరింత ఆరోగ్యవంతులు అవుతారన్నారు. యుక్తవయసులో ఉన్నవారు రక్తదానంచేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 150మంది రక్తదానం చేశారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్‌కుమార్, గిరియాదవ్, డాక్టర్ గిరివర్ధన్, డాక్టర్ అలేఖ్యనాయుడు, నాగిరెడ్డి, భరత్, దినేష్ పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్‌లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్సిట్యూషన్ సొసైటీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు లాసెట్‌లో 9వ ర్యాంక్ సాధించిన అహమతుల్ల వహీద్, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఈసిలో 492 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించిన శ్రావ్యలను అభినందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి (ప్రభాతవార్త, మల్కాజిగిరి)

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ : మల్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి తదితరులు

**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 15 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రం శివ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 113 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదగా చెక్కులు పంపిణీ చేసారు. ప్రజా పాలనలో ప్రతి పథకం ప్రజల వద్దకే వస్తుందని, రాబోయే రోజుల్లో అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూర రేఖ మహేందర్‌గౌడ్, చైర్మన్ చెవుల సప్న, జడ్పిటిసి దేవదాస్ గౌడ్, ఎమ్మార్వో రవీందర్ దత్తు, అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలి

**సరూర్‌నగర్, జూన్ 15 ప్రభాతవార్త:** విద్యార్థి దశలో లక్ష్యాలను నిర్దేశించుకొని ముందడుగు వేస్తే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మాలావత్ పూర్ణ అన్నారు. జిల్లెలగూడలోని లార్డ్స్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తాను 13 సంవత్సరాల వయస్సునుండే కొండలను అధిరోహించే ట్రెక్కింగ్‌ను అభ్యసించాననీ ఆ తర్వాత ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అవలీలగా అధిరోహించానని వివరించారు. ఆడ పిల్లలు మగ పిల్లలకు ధీటుగా అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులకు ట్రెక్కింగ్‌లో శిక్షణనివ్వడానికి భువనగిరి సెంటర్ ఉందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపాల్ మరియన్ మాధను, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్‌కు ఘన సత్కారం



ఎంపీ ఈటెలను సన్మానిస్తున్న నాచారం కాలనీ అసోసియేషన్ల ప్రతినిదులు

**నాచారం, జూన్ 15 ప్రభాతవార్త :** మల్కాజిగిరి ఎంపీ ఇటల రాజేందర్‌ను శనివారం నాచారంలోని పలు కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కార్తికేయనగర్, భవానినగర్, స్నేహపురి, శ్రీనగర్‌కాలనీ, సవార్కర్‌నగర్, నాచారం ఓల్డ్ సిటిజన్ అసోసియేషన్ పెద్దలు ఇటలను కలిశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, శ్రీశైలం, దత్తారెడ్డి, మల్లారెడ్డి, మోహన్‌రెడ్డి,సురేందర్, భూపాల్‌రెడ్డి, విష్ణు, శ్రీధర్‌రెడ్డి, ప్రతాప్, బిజేపీ నాయకులు పద్మారెడ్డి, రాగిరి మెహన్‌రెడ్డి,అనిత, డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్ తధితరులు ఈటలను కలిసిన వారిలో ఉన్నారు.

## బాక్స్ డ్రైన్ పనుల పరిశీలన : రాజ్యలక్ష్మి



బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి..

**నేరెడ్‌మెట్, జూన్ 15 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు దశల వారిగా పూర్తి చేస్తామని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్‌లో రూ. 50లక్షలతో చేపడుతున్న బాక్స్‌డ్రైన్ పనులను ఆమె స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాక్స్‌డ్రైన్‌పనులు నాణ్యమైన వస్తువులతో నిర్మించాలన్నారు. బాక్స్‌డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఇ సత్యలక్ష్మి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, నాయకులు సాయిసురేష్, గోపాల్, కాలనీ వాసులు శివప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



రోడ్డు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** రోడ్ల నిర్మాణంలో తగిన నాణ్యతా ప్రామాణాలను తప్పని సరిగా పాటించాలని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో చేపడుతున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాల కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలన్నారు. డివిజన్‌లో రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగంనమధుకర్‌రెడ్డి, నాయకులు రేణుక ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను సన్మానిస్తున్న మక్సూద్ అహ్మద్

**మలక్‌పేట, జూన్ 15 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి మక్సూద్ అహ్మద్ పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.